# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, డిశంబరు 7, 2004

12 వ శా. స. II స. వాల్యూం -- VII నంబరు --1

శక సంవత్సరము - 1926, అగ్రహాయణ - 16

## TUESDAY, THE 7th DECEMBER, 2004

**12 L.A. II S. VOL-- VII No. - 1**

16 - Agrahayan , 1926 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాష్‌ఖాన్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)

( రెండవ సమావేశపు మొదటిరోజు )

**మంగళవారము, డిశంబరు 7, 2004**

**సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**7-12-2004**

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము (వాయిదా తీర్మానము)
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము – 1)
3. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

-----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానము

MR. SPEAKER: In between the last session and the present session, we have a new Member in this House. Sri Mohd. Mouzam Khan got elected from Asifnagar Constituency. Let him introduce to the House.

(అంతరాయం )

With regard to Adjournment Motions, I am to inform that I have received five of them.

First Adjournment Motion was given notice of by Sri N. Chandrababu Naidu and others regarding " Irrigation Tender Scam which incurs loss to State Exchequer, i.e., public money."

Second Adjournment Motion was given notice of by Sri Nomula Narasimhaiah and others regarding " Misuse of public money due to wrong estimates for the completion of pending irrigation projects in the State in six months."

Third Adjournment Motion was given notice of by Sri Chada Venkata Reddy and others regarding " Action taken by the Government to construct the pending irrigation projects for equal development of irrigation lands in different parts of State."

Fourth Adjournment Motion was given notice of by Sri Akbaruddin Owaisi regarding " The death of Mr. Mujahid Hashmi in the firing by Gujarat Police at 8-15 PM on 31-10-2004 near Ravindra Bharathi, Hyderabad at the time of Mr. Naseeruddin's arrest and inaction of A.P. Police and non-payment of compensation to bereaved family."

Fifth Adjournment Motion was given notice of by Sri Komireddi Ramulu regarding "Non-modernisation of Ganganala, Bommena, Rangapoor projects and neglect of other minor tanks in the Metpally constituency though there is severe scarcity of drinking water and suffering farmers for cultivation."

All the Adjournment Motions have been Disallowed.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): సార్, మేము మిమ్మల్ని అడిగితే వారికి ఏమయ్యింది.

MR. SPEAKER: I have been very clear. క్వశ్చన్ అవర్ తరువాత బి.ఎ.సి మీటింగ్‌కి పిలుస్తాను. ఆ మీటింగ్‌లో అన్ని ఇశ్యూస్‌ని ఫైనలైజ్ చేద్దాము. Take your seats.

శ్రీ పి. కేశవ్: సార్ ఇది చాలా ఇంపార్టెంట్ ఇశ్యూ.

మిస్టర్ స్పీకర్: నేను క్లియర్‌గా చెప్పాను. క్వశ్చన్ అవర్ అయిన తరువాత బి.ఎ.సి మీటింగ్‌కి పిలుస్తాను. Please take your seats. Now, I am going to the Question Hour.

డా.ఎన్. జనార్ధన రెడ్డి(నాగర్ కర్నూలు): చర్చకు తీసుకోండి సార్.

మిస్టర్ స్పీకర్: బి.ఎ.సి మీటింగ్‌లో మనం ఒక నిర్ణయం తీసుకుందాం. Now, Please take your seats.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: ఇది చాలా ఇంపార్టెంట్ ఇశ్యూ సార్.

MR. SPEAKER: Now, I am going to the Question Hour.

శ్రీ పి. కేశవ్: సార్, సార్ .....

మిస్టర్ స్పీకర్: మొదటి ప్రశ్న తీసుకుందాం. క్వశ్చన్ నెం. 1020, మినిస్టర్ ఫర్ లిఫ్ట్ ఇరిగేషన్.

శ్రీ పి. కేశవ్: స్పీకర్ సార్, we are requesting the chair.

MR. SPEAKER: I made my point very clear. క్వశ్చన్ అవర్ తరువాత బి.ఎ.సి మీటింగ్‌లో చర్చిద్దాము.

(అంతరాయం)

క్వశ్చన్ అవర్ తరువాత బి.ఎ.సిలో అన్ని ఇశ్యూస్ టేకప్ చేద్దాము.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, అధ్యక్షా, .........

మిస్టర్ స్పీకర్: చెబుతున్నాను కదా! టీ బ్రేక్‌లో బి.ఎ.సి మీటింగ్‌కి పిలుస్తాను. బి.ఎ.సిలో మనం చర్చించి ఒక నిర్ణయానికి వద్దాము. ఇది క్వశ్చన్ అవర్ టైం. Please take your seats.

శ్రీ పి. కేశవ్: దయచేసి చర్చకు అనుమతించండి సార్.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ టైం అంతా వృధా అయిపోతుంది. I request every body to co-operate with the chair. I have already made an announcement. టీ బ్రేక్‌లో బి.ఎ.సి మీటింగ్ ఉంటుంది, ఆ మీటింగ్‌లో మనం అన్ని విషయాలు చర్చిద్దాము. అడ్జర్న్‌మెంట్ మోషన్స్, మిగిలిన అన్ని విషయాలు బి.ఎ.సిలో టేకప్ చేద్దాము. Now, take your seats.

శ్రీ పి. కేశవ్: దయచేసి అలవ్ చేయండి సార్.

మిస్టర్ స్పీకర్: బి.ఎ.సి మీటింగ్‌లో అన్ని విషయాలను చర్చిద్దామని చెప్పాను కదా. టీ బ్రేక్‌లో బి.ఎ.సికి పిలిచాను. This is not proper. I request all the Members to co-operate with the Chair. క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాము. Please, take your seats.

ఉ.10.10

MR. SPEAKER : Mr. Kesav Kindly resume your seat. I have told it very clearly. We can discuss all those things.

శ్రీ పి. కేశవ్ః కోపమెందుకు సర్? ప్రజాధనానికి మించిన చర్చ ఏముంటుంది?

MR. SPEAKER : You can discuss the same in BAC. You can discuss all these there.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః వేల కోట్ల స్కామ్ సార్. ఇటువంటివి ఎప్పుడూ జరగలేదు.

శ్రీ ఇ. దయాకర రావు(వర్ధన్నపేట)ః వేల కోట్ల రూపాయల స్కామ్. డిస్కషన్ చెయ్యండి.

మిస్టర్ స్పీకర్ః స్పష్టంగా చెబుతున్నాను. టీ బ్రేక్ తరువాత బి.ఎ.సి ఉంది. అక్కడ చర్చిద్దాము. దయచేసి కూర్చోండి. నేను ఎలవ్ చేయ్యడం లేదు. కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ః అధ్యక్షా, ఇంత నిర్దయగా ఉండరాదండీ. కనికరించరా?

MR. SPEAKER : I have made it categorically clear. Let us sort out these things in BAC. క్వశ్చన్ అవర్ తీసుకుందాము.

( తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ పి. కేశవ్ ఇంత నిర్దయగా ఉండరాదు అధ్యక్షా. స్పీకర్ సర్..

(ఈ దశలో తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యులు '' ధనశేఖరా ఆపు కమిషన్ల యజ్ఞం'' '' కమిషన్ల రాజా ధనశేఖరా'', '' ప్రాజెక్టుల నిర్మాణానికి సహకరిస్తాము, ప్రజాధనం దోపిడీ నిరోధిస్తాం'' '' జలయజ్ఞం కానే కాదు, వై.ఎస్ ధనయజ్ఞం'', '' ధన శేఖరా ఆపు ధనయజ్ఞం'', "" సాగుతున్నది నవగ్రహాలతో ధనయజ్ఞం'' అనే ప్లకార్డ్సను ప్రదర్శించసాగారు.

మిస్టర్ స్పీకర్: ఇది పద్ధతి కాదు. మీకు అవకాశం రాకపోతే ఇబ్బంది. క్వశ్చన్ అవర్ తరువాత బి.ఎ.సి తీసుకుంటాము. డిస్కస్ చేద్దాము. ఎజెండా ఫైనలైజ్ చేద్దాము. ఇంత కంటే ఏం కావాలి?

శ్రీ పి. కేశవ్: బి.ఎ.సిలో మాట్లాడదాము అనేది కాదు డిస్కస్ చేద్దామని ఎస్యూరెన్స్ ఇవ్వండి. నిన్న కూడా బి.ఎ.సి జరిగింది, ఏం వచ్చింది?

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అభ్యంతరాలు)

శ్రీ ఎన్. దివాకర రావు(లక్సెట్టిపేట): క్వశ్చన్ అవర్ తరువాత బి.ఎ.సి పిలుస్తామంటే ఇంకేమిటి? బియ్యం, బియ్యం ......

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. కేశవ్: వేల కోట్ల రూపాయలకు మించినది. చర్చించాలి. అంతకు మించింది అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్: బి.ఎ.సిలో చరించిన తరువాత డిస్కస్ చేద్దాము. ముందు క్వశ్చన్ అవర్ తీసుకుందాము. మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్ఎలవ్ అయింది. క్వశ్చన్ అవర్ తరువాత పిలుస్తాను. కూర్చోండి.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

It is not proper........ ఈ సభ రూల్స్, రెగ్యులేషన్స్‌తో నడుస్తుంది. You have to follow them.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: వేల కోట్ల రూపాయల స్కామ్ అధ్యక్షా. చర్చకు తీసుకోండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: ఎట్లాగండీ? చాలా ముఖ్యమైన ప్రశ్నలు ఉన్నాయి. క్వశ్చన్ అవర్ కానివ్వండి. మాట్లాదామని చెప్పాను కదా? కూర్చోండి.

శ్రీ ఎన్. దివాకర రావుః అధ్యక్షా, క్వశ్చన్ అవర్ తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ః దయచేసి అందరూ కూర్చోండి...

శ్రీ పి. కేశవ్ః దయచేసి కనికరించండి. దయచేసి వద్దు అనకండి సార్.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ ఎఫైర్స్.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, వారు ప్రత్యేకమైన మోషన్ ఇచ్చారు. ఇంకా కొన్ని కూడా వచ్చాయి. అంత కంటే ముందు నిన్న జరిగిన బి.ఎ.సిలో ప్రభుత్వమే ఇరిగేషన్ ప్రాజెక్టులు, టెండర్లు, వాటి కంప్లీషన్ మొత్తం మీద చర్చిద్దామని మేమే ముందుకు వచ్చి చెప్పాము. ఈ రోజు ఎజెండాలో షార్ట్ డిస్కషన్ పెట్టారు. వారు రెయిజ్ చేసి మొత్తం టెండర్లలో ఏదో జరిగింది అన్నారు. రైట్. మాకు చర్చించడానికి అభ్యంతరం లేదు. కానీ అది 5 నిమిషాలలో చర్చించేది కాదు. చాలా ఉన్నాయి. టెండర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు కానీ , మొన్న వచ్చిన తీర్పు కానీ, నిన్న వచ్చిన తీర్పు కానీ ఏదయినా సరే, దేశంలో అత్యున్నతమైన న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కానీ అన్నీ చర్చిద్దాము.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరాలు)

నేను కోరేది సభను హుందాగా జరుపుకుందాము. నిబంధనల ప్రకారం జరుపుకుందాము. స్పీకర్ గారి ఆదేశాలను శిరసావహిద్దాము. మనందరం శిరసావహిద్దాము. బయట ప్రపంచానికి సందేశం ఇద్దాము....

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరాలు)

వద్దు అనుకుంటున్నారా? సందేశం వద్దనుకుంటున్నారు. ప్లకార్డ్స్ పట్టుకున్నారు. ఇక్కడే కాదు ఎక్కడ పడితే అక్కడ కనిపిస్తున్నాయి. ఏ గోడ మీద పడితే అక్కడ కనిపిస్తున్నాయి. అడ్జర్న్‌మెంట్ మోషన్ తమరు డిస్‌ఎలవ్ చేసిన తరువాత, '' దయచేసి కోఆపరేట్ చెయ్యండి, బిజినెస్ టేకప్ చేద్దాము, క్వశ్చన్ అవర్ తరువాత మళ్లీ పిలుస్తాము, మాట్లాడుకుందాము'' అని చెప్పారు. మాట్లాడుకోవచ్చు. చర్చను అవాయిడ్ చెయ్యడానికి మేము ప్రయత్నిస్తే వేరే విషయం. మేమే చర్చకు ముందుకు వచ్చాము. మొన్నటి నుంచీ చెబుతున్నాము. నిన్న చెప్పాము. డిస్కషన్‌ను మేమే ప్రపోజ్ చేస్తున్నాము. డిస్కస్ చేద్దాము. అజెండాలో పెట్టిన తరువాత కూడా ఈ ధోరణి మంచిది కాదు.

ఉ 10.20

ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారూ మీరు మాట్లడకుండా కూర్చోకోకుండా మీ వారికి కొంచెం సలహా చెప్పండి. అజెండా ప్రకారంగా చర్చించుకుందాము. సభను హుందాగా నడుపుకుందాము. గౌరవప్రదంగా నింబంధనావళికి అనుగుణంగా ఎంత దూరం అయినా చర్చించుకుందాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్):- స్పీకర్ గారు నిన్న బి.ఎ.సి పిలిచారు. ఒకరోజు ముందుగానే పిలిచారు. మనం అనేక విషయాలు మాట్లాడుకున్నాము. లాస్ట్‌లో వెళ్లిపోయేప్పుడు రోశయ్య గారు ఒక విషయం చెప్పారు. ప్రాజెక్టుల మీద డిస్కషన్ మేమే అఫిషియల్‌గా చర్చకు పెడతామని చెప్పారు. ఆ సమయంలో చాలా స్పష్టంగా చెప్పాము. ఇది చాలా పెద్ద అంశం.

టెండర్స్‌కు సంబంధించినంతవరకు దీనిపైన అనేక రకాలైన అనుమానాలు ఉన్నాయి. ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఇంత పెద్ద కుంభకోణం ఎక్కడా జరగలేదు.

(అంతరాయం)

ఇటువంటి కుంభకోణంపైన చర్చ జరగాలి. ఇది అత్యంత ప్రధానమైన అంశం. దయచేసి మీరు దీనిని చర్చకు తీసుకు రావాలని మేము రిక్వెస్టు చేశాము. అధ్యక్షా, ఇప్పుడు కూడా మేము రిక్వెస్టు చేస్తున్నాము. ఎప్పుడైనా సరే గవర్నమెంట్‌లో ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు రెస్పాండ్ కావాలి. మేము అక్కడ ఉన్నప్పుడు కూడా అనేక విధాలుగా రెస్పాండ్ అయ్యాము.

MR. SPEAKER: You have made your point. Now, please take your seat.

{objections from the Hon'ble Members belonging to T.D.P.}

You have made your point very clear. Immediately after the questiion hour, I will convene the B.A.C. meeting.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్):- అధ్యక్షా, నేను అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాను. దీనికి సంబంధించి ఒక విషయం మాత్రం స్పష్టంగా అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మీరేమో ఒక వైపు అజెండాలో పెట్టించారు. షార్ట్ డిస్కషన్ కోసం. మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా ప్రాజెక్టుల అంశం పైనే. ఇటు ఉన్న టిడిపి కాని, సిపిఐ కాని మిగిలిన సోదరులు కూడా ప్రాజెక్టుల గురించి అడుగుతున్నారు. ఇమీడియట్‌గా ఆఫ్టర్ టీ బ్రేక్ మీరు బిఏసి కి పిలుస్తున్నారు. ప్రాజెక్టులకు సంబంధించి మాకు ఉన్న అనుమానాలు అన్నీ చర్చించాలి. టెండర్స్ కానీ మరొకటి కానీ చర్చించవచ్చు. ఇమీడియట్‌గా టీ బ్రేక్ తరువాత తీసుకోండి. ప్రధానమైన అంశాలు ఉన్నాయి. నేత కార్మికుల ఆత్మహత్యలు ఉన్నాయి. రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇమీడియట్‌గా తీసుకుంటే మంచిది అని మాకు ఉన్న అభిప్రాయం.

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి):- అధ్యక్షా, రాష్ట్రంలో ప్రాజెక్టుల అంశం చాలా ప్రాధాన్యత సంతరించుకుని ఉంది. ప్రాజెక్టుల ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణంలో టెండర్స్ లేకుండా ప్రాజెక్టులు లేవు. ప్రాజెక్టులు లేకుండా టెండర్స్ లేవు. ప్రాజెక్టులు, టెండర్లు ఒక అంశం కాదు. అన్నీ తీసుకుని చర్చించి మనం ప్రజల ముందు ఈ అంశాలు ప్రతిబింబించవలసిన అవసరం ఉంది. అనుమానాలకు తావు లేకుండా ప్రభుత్వం వైపు నుంచి చాలా వివరంగా స్పష్టంగా సభ ముందు ఉంచవలసిన అవసరం ఉంది అని నేను అభిప్రాయపడుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Speaker sir, regarding the adjournment motion notice, which was given by our party was in connection with the murder of a muslim youth by the Gujarat Police. The Gujarat Police came and killed a boy and went away but the Andhra Pradesh Police was not able to .....

MR. SPEAKER: I told that we will have a B.A.C. meeting and finalize the whole issue. Kindly cooperate with the chair.

Every body have agreed to decide the subject in the B.A.C. meeting.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్):- అధ్యక్షా, ఈ యొక్క సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి, టెండర్స్‌కు సంబంధించి విడివిడిగా చర్చించవలసిన అవసరం ఉంది. సాగునీటి ప్రాజెక్టుల అంశం ప్రాంతీయ అసమానతలకు, మంచినీరుకు సంబంధించినది. టెండర్స్‌కు సంబంధించిన సమస్య వేరు. కనుక విడివిడిగా చర్చ జరగాలి. అంతే కాకుండా టెండర్స్‌కు సంబంధించి టెక్నికల్ పాయింట్స్, కరప్షన్, ఏ రకంగా కోర్టు ఆదేశాలు ఉన్నాయి, ఇవన్నీ కూడా చూడాలి.

MR. SPEAKER: We will decide it in the B.A.C. meeting. Please take your seat.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి):- అధ్యక్షా, నిన్న బి.ఏ.సి లో క్లియర్‌గా ఒక నిర్ణయానికి వచ్చాము. దేవేందర్ గౌడ్ గారు, రాకృష్ణుడు గారు డిఫర్ అయినా కూడా రూల్ ప్రకారం పోవాలి అనుకున్నాము. మొట్టమొదట క్వశ్చనవర్ తరువాత ఈ అంశం టేకప్ చేద్దాము అన్నారు. తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్ తెచ్చారు. దయచేసి నిన్న తీసుకున్న డెసిషన్ ప్రకారం పోవాలని కోరుతున్నాను.

MR. SPEAKER: I have taken the opinion of the entire House and the subject will be taken up in the B.A.C. meeting. This is my final decision and no more on the subject of adjournment motion notice. Now, take your seats, we will get into the question hour. Minister for Minor Irrigation.

{Interruptions}

Every body made their point clear. We will take up the subject in the B.A.C. meeting. What is this? The sanctity of B.A.C. బిఎసి లో మాట్లాడాము. బిఏసి శాంక్టిటీ కూడా మనం చూడాలి. The B.A.C. will sit and decide on that.

{Interruptions}

I told you that we will take up the subject in the B.A.C. meeting, wherein you can express your opinion. You wanted it separately, but I said it will be decided in the B.A.C. meeting.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## అదిలాబాద్ జిల్లాలో బయోడీజిల్ ప్లాంటును నెలకొల్పుట

ప్రశ్న నెం.1 (1020)

శ్రీ కోనప్ప(సిర్‌పూర్), శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్)- గౌరవనీయులైన ఆర్ఎస్ఎడి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఆదిలాబాదు జిల్లాలో ఒక బయోడీజిల్ ప్లాంటును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ) అయితే సర్‌సిల్క్ ఫ్యాక్టరీకి చెందిన ఖాళీగా ఉన్న క్వార్టర్లను, భూములను, వినియోగించుకుంటూ అట్టి ప్లాంటును ఏర్పాటు చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

**వర్షాభావ ప్రాంతాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎమ్. మారప్ప)ః**

అ) లేదండీ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బయోడీజిల్ ప్లాంటును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదు. అయితే అట్టి యూనిట్లను ప్రయివేటు రంగంలో ఏర్పాటు చేయడానికి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరడమయింది.

ఆ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కోనప్ప:- అధ్యక్షా, ఈ బయోడీజిల్ అన్నది మొట్టమొదటిగా ఆదిలాబాదు జిల్లాలో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరిగింది.

(అంతరాయం)

MR. SPEAKER: The chair has decided that the subject will be decided in the B.A.C. meeting. The views expressed by the House is well taken and we will take up the subject in the B.A.C. meeting. When the chair say 'no more', it is no more.

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్):- 9 సంవత్సరాలు పూర్తిగా రైతులను గాలికి వదిలేశారు. ఇప్పుడు ప్రాజెక్టులు కడుతున్న గవర్నమెంట్‌ను విమర్శిస్తున్నారు .

(అంతరాయం)

'' ఈ ప్రాజెక్టులతో నీ జీవితం బాగుపడితే మళ్లీ మమ్మల్ని ఎక్కడ పట్టించుకుంటావయ్యా, మా కొంప మునుగుతుంది'' అన్న ప్లకార్డ్‌ను ప్రదర్శించసాగారు. ఈ ప్రభుత్వం సాగునీటి ప్రభుత్వం. రైతు ప్రభుత్వం.

MR. SPEAKER: Shasidhar Reddy garu, please take your seat.

{Interruptions}

The House is losing the question hour. This is not good. Every body has to cooperate.

ఉ.10.30

శ్రీ యన్. దివాకరరావు: నీతిగా, నిజాయతీగా పనిచేస్తోంది మా ప్రభుత్వం.

( అధికార, ప్రతిపక్ష పార్టీల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ పి. కేశవ్: వేల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. దీనిపై చర్చించడం కంటే ముఖ్య విషయం ఏముంటుంది?

మిస్టర్ స్పీకర్: ఎవరుబడితే వారు మాట్లాడితే ఎలా? టేక్ యువర్ సీట్స్. ఎజండా ప్రకారం పోదాము. We have to go by rules and regulations. Please take your seats. We will discuss the subject in the B.A.C., and finalize the agenda.

శ్రీ ఎం . ఎ. గఫూర్(కర్నూలు): ఇప్పటికే అరగంట వృథా అయింది. క్వశ్చన్ అవర్ తీసుకోండి సర్.

MR. SPEAKER: I am sorry, you are losing the question hour. బిఎసికి పిలుస్తాను. అందులో మాట్లాడదాము. ముందు కూర్చోండి. We have to complete the question hour. If you insist like this, you will be losing the question hour. Please take your seats.

శ్రీ పి. కేశవ్: మీరు అధ్యక్షస్థానంలో వుండి, ప్రజాధనాన్ని కాపాడాలి సర్. లేనప్పుడు ఈ రూల్స్ అన్నీ ఎందుకు సర్ ?

MR. SPEAKER: This is not proper. This is question hour and every body has to cooperate. The first hour is earmarked for taking up question hour. Soon after the question is over, we will take up the subject in the B.A.C.

శ్రీ ఇ. దయాకరరావు: రామకృష్ణుడు గారు మాట్లాడడానికి అవకాశం యివ్వండి సర్.

MR. SPEAKER: Can't you bear with the chair for one hour? How can you lose the question hour? It is already 10.30 a.m.,

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: మేము మాట్లాడుతూ వుంటే మైక్ కట్ చేస్తున్నారు. ఆరు నెలలుగా ప్రభుత్వం ఆవురావురుమంటూ , కంట్రాక్టర్లతో కుమ్మక్కవుతే ఎలా? భారతదేశ చరిత్రలో ఎక్కడైనా ఈ ఘోరం వుందా?

మిష్టర్ స్పీకర్: హౌస్‌లోని అందరి అభిప్రాయం ప్రకారం బిఎసి పిలుస్తున్నాను. టీ బ్రేక్‌లో పిలుస్తానని చెప్పాను. అందరూ ఒకే అభిప్రాయం చెబుతున్నారు. నేను టెండర్స్ విషయానికి సంబంధించి బిఎసి పిలుస్తున్నాను. టేక్ యువర్ సీట్స్ .

(Interruptions)

I said that I will convene B.A.C., and finalize the agenda for the House. Please sit down.

(Interruptions)

Once the adjournment motion notices are disallowed, the opionion of the House has been taken and I have said that B.A.C., will be convened after the questionhour. This is the decision. The opinion of the House is there. What more do you want? Please take your seats.

(Interruptions)

The House is adjourned for ten minutes.

{Then the House is adjourned at 10.35 a.m., for ten minutes break}

(టీ విరామనంతరం, తిరిగి ఉదయం 11 గంటల 27 ని.లకు సభ ప్రారంభమయింది.
అధ్యక్ష స్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(అనుబంధము – 1)

SPEAKER: All the questions are deemed to have been answered. Short Notice Questions are postponed.

(శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు మరియు శ్రీ దేవినేని రాజశేఖర్లు క్వశ్చన్స్ పోస్ట్‌పోన్ చేయమని కోరారు )

(INTERRUTPIONS FROM TDP MEMBERS)

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, వాళ్లు గొడవ చేస్తే, మా అందరి క్వశ్చన్స్ ఇట్లా పోతే ఎట్లా? ఎవరు గొడవ చేస్తారో, వాళ్ల క్వశ్చన్స్ తీసివేయండి.

SPEAKER: Now, we are going to take up Short Discussion on pending projects. The Minister for Major Irrigation will make a statement.

(డా.ఎన్. జనార్దనరెడ్డి నుండి అంతరాయం )

మీరు చెప్పిన అభిప్రాయాన్ని కూడా తీసుకున్నాము.....

డా.ఎన్.జనార్దన రెడ్డి : అధ్యక్షా, టెండర్స్ ఫైనలైజేషన్ గురించి పెద్ద ఎత్తున అవకతవకలు, స్కామ్ జరిగాయి....

(అధికార పక్షం నుండి అంతరాయం)

మీరు రెండు అంశాలను కలిపివేయడం ఎంతవరకు సమంజసం?

SPEAKER: One minute. Please take your seat. I have directed the Minister to make a statement. The Statement will cover all the aspects. మీరు కూర్చోండి. మీరు లేవనెత్తిన అంశం గాని, మిగతా గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని కాని, all will be covered in his Statement. కాబట్టి మీరు ముందు మినిస్టర్ చేసే స్టేట్‌మెంట్ చూడండి. ముందు మినిస్టర్ స్టేట్‌మెంట్‌ను కంప్లీట్ చేయనీయండి.

(INTERRUPTIONS FROM TDP MEMBERS)

SPEAKER: Let the Minister make his statement. వారి స్టేట్‌మెంట్ అయిన తరువాత if there are any issues you may raise and he will immediately give his reply. వారిని స్టేట్‌మెంట్ ఇవ్వనీయండి.

(డా.ఎన్. జనార్దన రెడ్డి నుండి తిరిగి అంతరాయం )

మీరు చెప్పిన విషయాల మీదే మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ చేస్తున్నారు. Let the Minister make his statement. Once the statement is made you can raise issues.
ఉ.11.30

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, గతంలో ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఉండేది. ప్రసార సాధనాలు నిష్పక్షపాతంగా ప్రసారం చేసేవి. ఈ రోజు గౌరవ సభ్యులను ఇంట్రడ్యూస్ చేస్తే ఆ సభ్యుడిని చూపించని పరిస్థితి ఈనాడు వచ్చింది.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

SPEAKER: Please take your seats.  Minister for Major Irrigation.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, కాంగ్రెసు పార్టీ సభ్యులు  పోస్టర్సు, ప్లకార్డులు ప్రదర్శించారు.)

శ్రీ పి. లక్ష్మయ్య :  అధ్యక్షా .. ..

SPEAKER: One minute. Now, Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య :  అధ్యక్షా, తమరు 'Question Hour deemed to have been answered'   అని అనౌన్సు చేసి, ఎజెండాలో ఉన్న ప్రకారం మంత్రి గారిని స్టేట్‌మెంట్ అడిగేరు.  జరిగిందేదో జరిగింది.  నిజంగా వారు చర్చ కావాలని కోరుకునే వారైతే ..

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

లోకం అంతా చూస్తోంది.  మొదటి రోజే సభ్యులు మాట్లాడటానికి వారు ఇష్ట పడటం లేదు.  ఎవరైనా మాట్లాడితే  నిజాలు బయటకు వస్తాయని భయం.  సత్యం వినడానికి వాళ్లు తయారుగా లేరు.  పాత కథలు బయట పడతాయని వాళ్ల భయం. ఉదయం  హౌసులో కాలు పెట్టినప్పటి నుంచి సభని నడవనివ్వకుండా అడ్డుపడే ప్రయత్నమే తప్ప, వారికి కావలసినవి ప్రశ్నించి మా నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేయలేదు.  ప్రాజెక్టులకు టెండర్లు ఉంటాయి.  బియ్యానికి టెండర్సు ఉంటాయా? ప్రాజెక్టుల గురించి మాట్లాడేక టెండర్సులో అవకతవకలు ఉంటే ఎండగట్టండి.  మీ వద్ద నున్న సమాచారం ప్రజలందరికీ చెప్పి లోపాలు చెప్పండి.  ప్రతి మాటకీ, ప్రతి ఆరోపణకీ ప్రభుత్వం నుంచి జవాబు చెప్పడానికి తయారుగా ఉన్నాం.  సందేహం ఉంటే తీర్చుకోవచ్చు.  వారికి చర్చ అక్కర లేదు.  నిజాలు బయటకు వస్తాయనా?  ఏం మర్యాద ఇది?

(అంతరాయం)

సభలో చిన్న చిన్న పోస్టర్సు తెచ్చారు.  మా వాళ్లూ తెచ్చారు పోస్టర్సు.  సభ ఎక్కడికి పోతోంది?  ఆలోచించండి.  ప్రభుత్వం వైపు నుంచి మేము చర్చకు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం.  వారు లేవ నెత్తిన ప్రతి అంశానికీ జవాబు చెప్పడానికి తయారుగా ఉన్నాం. అయితే చర్చ సమగ్రంగా ఉండాలి.  తొమ్మిదేళ్ల వాళ్ల పరిపాలన చేశాక ఆరోపణలు చాలా వచ్చాయి.    ఈ రోజు అడ్జర్నుమెంటు మోషను ఇచ్చారు.  ప్రతి దానికి ఒక పద్ధతి ఉంటుంది.  కౌల్ అండ్ షక్దర్ ప్రకారం లిస్టెడ్ బిజినెస్‌కి అడ్జర్నుమెంటు మోషను ఉంటుందా?  రామకృష్ణుడు గారికి, చంద్రబాబు నాయుడు గారికి ఆ విషయం తెలుసు కాబట్టి వారు కూర్చున్నారు. మిగిలిన వాళ్లు అర్థం చేసుకోలేక లేచి మాట్లాడుతున్నారు.  చర్చ చేద్దాము.  ఓపికగా చేద్దాము.  చర్చకు తయారు కండి.  మీ ఆరోపణలు మీరు చేయండి.  సలహాలు ఇవ్వండి.  అన్నిటికీ జవాబులు చెబుతాము.  మంచి సలహా లయితే స్వీకరిస్తాము.  ఈ రాష్ట్రంలో మంచి వాతావరణం కలగజేద్దాము.  బయట ప్రజానీకం చూస్తున్నారు.  శాసన సభ సమావేశం 8.30 గంటలకు కాకుండా మొదటి రోజు 10 గంటలకు పెట్టుకున్నాము.  జాతీయ గీతం అయినాక  ఇలా కార్యక్రమాలకు విఘాతం కలుగుతూ వుంటే, అది మీకూ మాకూ కూడా గౌరవం తెచ్చేది కాదు.  చర్చ చేయడానికి ప్రాధాన్యత నిద్దాం.  సహకరించండి.  స్పీకరు గారి రూలింగును గౌరవిద్దాం.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, తమరు చూస్తున్నారు,  గత రెండు మూడు నెలల కాలం నుంచి.  ఒక ముఖ్యమైన సబ్జెక్టు మీద ఇటు పత్రికలలోనూ, అటు ప్రజలలోనూ చాలా విషయాలు వస్తున్నాయి.  అదే విధంగా పత్రికా ముఖంగా మాకున్న

అనుమానాలను మేము చెబుతూ వచ్చాము. వాళ్లు కూడా చెబుతూ వచ్చారు. మీకు ధైర్యం ఉంటే చర్చకు రండి అని మేమంటే, మేము రెడీగా ఉన్నామని వారంటే చర్చకు సిద్ధ పడ్డాము. అదే సమయంలో అతి పెద్ద అవినీతి కార్యక్రమం జరుగుతోందని మా అభిప్రాయం. దీనిలో అనేక విషయాల పైన మేము ఆధారాలతో సహా సిద్ధంగా ఉన్నాము. ఇదే రోశయ్య గారు ఆ రోజు చెప్పారు. కోర్టులో కేసు పెండింగు ఉందని. శాసన సభ రేపు రాబోతోంది.

SPEAKER: Please come to the point. He has agreed for discussion.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : తమరు కూడా ఆలోచించండి. ఒక ప్రధాన రాజకీయ పార్టీగా మేము ఒక ప్రధానమైన అంశం చాలా హడావుడిగా జరుగుతోందని చెబుతున్నాం. హడావుడిగా చేస్తున్న కార్యక్రమాలతో ఈ రాష్ట్రం చాలా నష్టపోతోంది. మేము ఆధారాలతో సహా చర్చలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నాం.

SPEAKER: He has agreed to respond. మీ అభిప్రాయం మీరు చెప్పండి.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య : చర్చించడానికి అయితే ఈ ప్రయత్నం చేయరు.

ఉ 11 . 40

దయచేసి వాస్తవాలు రాబట్టాల్సిన అవసరం ఉంది . దీనిపై నైతిక బాధ్యత పై తెలుగుదేశం పార్టీ మాట్లాడవలసిన అవసరం లేదు . ఏదన్నా అవినీతి గురించి చెప్పాల్సి వస్తే వామపక్షాల పార్టీకి అవకాశం వుంది . మొదటి నుండి రాష్ట్రం కోసం, దేశం కోసం, అవినీతికి వ్యతిరేకంగా వామపక్షాల పార్టీలు పనిచేస్తున్నాయి . మేము అడిగేది ప్రధాన ప్రతిపక్షంగా తెలుగుదేశం పార్టీ మంచి అంశం లేవదీసింది . అది సంతోషకరం . టెండర్లలో ఏ రకమైన అవినీతి, వేరియేషన్ ఉందో చూద్దాము . దీనిపై ప్రభుత్వం ఖచ్చితంగా బాధ్యత వహించి చెప్పాల్సిన అవసరం ఉంది . కోర్టు కొన్ని వివరాలు చెప్పింది . వెలుగోడు ప్రాజెక్టు, యోగి వేమన ప్రాజెక్టు ఏమయ్యాయి ?

( తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరసభ్యులు ఒక్కమారుగా స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి చర్చకు అనుతించాలని డిమాండ్ చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : నేను కేవలం ఒపీనియన్ తీసుకుంటున్నాను . నేను చర్చకు ఎలౌ చేయలేదు . నేను అడిగాను, చెబుతున్నారు . I am not allowing anybody. మిగతా వారి ఒపీనియన్ తీసుకోవాలా వద్దా, చెప్పండి . మీరు పోయి కూర్చోండి . ప్లీజ్ resume your seats. నేను ఎలౌ చేయను you have made your point very clear ఇది చర్చ కాదు . అన్ని పార్టీల సభ్యుల ఒపీనియన్ తీసుకుంటున్నాను . వెంకట రెడ్డిగారూ, ఇది ప్రాపర్ కాదు . చర్చ ప్రారంభం కాలేదు . మీకు ఎందుకు ? కూర్చోండి . మీ అభిప్రాయం మీరు చెప్పారు .

( కాంగ్రెస్, టి ఆర్ ఎస్ పార్టీలు గౌరవసభ్యులంతా లేచి ప్లే కార్డులు చూపించుతూ, వియ్ వాంట్ జస్టిస్ అని నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : మీ వైపు నుండి మాత్రమే అభిప్రాయం సరిపోదు . మిగతా వారి అభిప్రాయం కూడా తీసుకోవాలి . ఇది సరైన పద్ధతి కాదు . ఒపీనియన్ కాకముందే ఈ విధంగా చేయడం ఏమిటి ? I have to take the opinion of the entire House. వారి ఒపీనియన్ తీసుకున్నాను . మీ ఒపీనియన్ కూడా తీసుకుంటాను . మీరు చెప్పారు . ముందు మీరు వెళ్లి కూర్చోండి . నేను ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు . అందరి అభిప్రాయం తీసుకుంటాను . ఆ తరువాత నిర్ణయం ఉంటుంది . రూలింగ్ పార్టీ వారు చెప్పారు . అపోజిషన్ ఉంది . మిగతా పార్టీలు ఉన్నాయి . Any how, I will look into your request. But, నేను చర్చ ఎలా చేయడంలేదు . ఒపీనియన్ తీసుకుంటున్నాను . దీనిపై మీ ఒపీనియన్ ఏదన్నా ఉంటే చెప్పండి . కేవలం ఒపీనియన్ తీసుకుంటున్నప్పుడు ఇది పద్ధతా ? చెప్పండి . నేను ప్రతి ఒక్కపార్టీకి సమయం ఇవ్వాలి . వారి ఒపీనియన్ తీసుకోవాలి . Please resume your seats.

( కాంగ్రెస్, టి ఆర్ ఎస్ పార్టీల గౌర సభ్యులు వియ్ వాంట్ ప్రాజెక్ట్స్ అని నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ : అయామ్ డిస్రైవింగ్ .... కూర్చోండి . ఇంకా రాజకీయపార్టీలు ఉన్నాయి . దయచేసి కూర్చోండి . I have to take opinion of the rest of the House. అందరి అభిప్రాయం అయిన తరువాత డెసిషన్ తీసుకుంటాను . మీరు కూర్చుంటే చెబుతాను . Please resume your seats. హౌస్ ఆర్డరులోకి రావాలంటే అందరి ఒపీనియన్ తీసుకోవాలి . దానిపై నా నిర్ణయం చెప్పిన తరువాత అడగండి . నేను ప్రతి ఒక్కరి అభిప్రాయం పరిగణనలోకి తీసుకుంటాను . Please resume your seats. ఇది ముఖ్యమైనది కాబట్టి చర్చ జరగాలి . మీకు ఓపిక ఉండాలి . అందరి అభిప్రాయం విన్న తరువాత మీరు చెబుతున్నదానికి జవాబు వచ్చే విధంగా చూస్తాను . కేవలం రూలింగ్ పార్టీ, అపోజిషన్ పార్టీ ఒపీనియన్ మాత్రమే కాదు . సభ అందరి అభిప్రాయం కూడా తెలుసుకోవాలి . మీరంతా కూర్చోండి . నా నిర్ణయం చెప్పనివ్వండి .
ఉ.11.50

( తెలుగుదేశం, కాంగ్రెస్, టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )
( తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నినాదాలు చేసారు )

మిస్టర్ స్పీకర్ : మీరు ఇక్కడ మాట్లాడితే ఏమి లాభం ? మీరు మీ సీట్లలో కూర్చుని మాట్లాడండి. But, you will not be allowed to speak here coming into the Podium. మీరు ముందర మీ సీట్లలో కూర్చోండి. Let me seek the opinion of the entire House. మీరు ఒక్కరే కాదు, మిగతా వారిని కూడా మాట్లాడనివ్వండి.

( తిరిగి అంతరాయం )

మీకు చెయిర్‌పై ఏ మాత్రం గౌరవం, అభిమానం వున్నా మీరు వెళ్లి కూర్చోండి. Then I will decide.

( కాంగ్రెస్ సభ్యులు ' వుయ్ వాంట్ డిస్కషన్ ' అని, తెలుగుదేశం సభ్యులు పోడియం వద్ద నుంచి 'వుయ్ వాంట్ జస్టిస్' అని నినాదాలు చేసారు )

నేను సభ అభిప్రాయం తీసుకుంటున్నాను. ఆ తరువాత, I will come back to you.

( తిరిగి అంతరాయం )

మీరు వెళ్లి కూర్చోకుండా, you are asking me to decide. మీకు మినిస్టర్ గారు ఇప్పుడే స్టేట్మెంట్ కాపీ ఇచ్చారు. This is not the way of protesting. మీకు రూల్స్ బాగా తెలుసు. మీరు పోడియం వద్దకు వచ్చి ఇక క్కడ మాట్లాడడమనేది మంచి పద్ధతి కాదు.

( తిరిగి అంతరాయం )

I have made it very clear. మీరు వెళ్లి కూర్చొని నేను చెప్పేది వినండి. I have made the point very clear. If you go on behave like this, nothing will go on the records. మీరు ఇక్కడకు వచ్చి మాట్లాడితే. ఇది పద్ధతి కాదు, మీరు దయచేసి కూర్చోండి.

( తిరిగి అంతరాయం )

నేను అభిప్రాయ సేకరణ ప్రాసెస్‌లో వున్నాను. ముందు దానిని పూర్తి కానివ్వండి. పూర్తయిన తరువాత మీకు అవకాశం వస్తుంది. Please resume your seats. Please cooperate with the Chair. You cannot dictate by coming here. మీరు సీట్లలో కూర్చున్న తరువాతనే నేను చెప్పదలచుకున్నది చెబుతాను.

( తిరిగి అంతరాయం )

నన్ను అందరి అభిప్రాయాలని తీసుకోనివ్వండి. మీరు ఈ విధంగా చేస్తే, we will be loosing the entire business of the House. We have already last the Question Hour.

( తిరిగి అంతరాయం )

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

MR.SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the Hous.e

1. A copy of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance, 2004 (A.P. Ordinance No.3 of 2004), as required under Clause 2 (a) of Artcile 213 of the Constituion of India.

2. A copy of the Andhra Pradesh Language Pandits Grade-II (Regulation of Scale of Pay) Ordinance, 2004. (A.P. Ordinance No. 5 of 2004), as required under Clause 2 (a) of artcile 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2004 (A.P. Ordinance No.4 of 2004), as required under Clause 2 (a) of article 213 of the Constitution of India.

4. A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 06th December, 2004.

MR.SPEAKER: The House is adjourned to meet against at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 11.57 a.m. to meet again at 8.30 a.m. on 08th December, 2004)